




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 333 గురువారం 28-11-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


# గౌతమ్ అదానిపై గందరగోళం



**అదానీ విషయంలో కేంద్ర సర్కార్**
**వైఖరి ఏమిటో చెప్పాలి**
**సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపైనా చర్చ**
**అసభ్యకర పోస్టుల వ్యవహారంపై**
**కేంద్రం సీరియస్**
**కఠినమైన చట్టాలను**
**రూపొందించాల్న మంత్రి అశ్విని వైష్ణవ్**

న్యూఢిల్లీ, నవంబర్ 27: అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు.

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** అదానీని వెంటనే అరెస్ట్ చేయాలని రాహుల్ డిమాండ్అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీపై అమెరికాలో లంచం ఆరోపణలు, ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో జరిగిన హింసాకాండపై బుధవారం లోక్‌సభలో విపక్షాలు గందరగోళం సృష్టించాయి. ఈ సందర్భంగా విపక్ష ఎంపీలు కూడా నినాదాలు చేశారు. దీంతో తొలుత లోక్‌సభ 12 గంటల వరకు వాయిదా పడినప్పటికీ, ఆ తర్వాత గందరగోళం కొనసాగడంతో రోజంతా వాయిదా పడింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ అదానీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. "చిన్నారోపణలతో ప్రజలను అరెస్టు చేసే కేంద్రం, ఇంత పెద్ద ఆరోపణల విషయంలో ఎందుకు నిశ్శబ్దంగా ఉంది?" అని ప్రశ్నించారు.అదానీ ఈ ఆరోపణలను అంగీకరిస్తాడని ప్రభుత్వం నమ్ముతుందా అని ఆయన సూటిగా ప్రశ్నించారు.లంచాల ఆరోపణలపై ప్రభుత్వం ఎలా స్పదిస్తుందో అని ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.ఇక బీజేపీ ఎంపీ మహేష్ జెఠ్మలానీ మాత్రం ఈ వ్యవహారంపై కాంగ్రెస్‌ను విమర్శించారు.రాజకీయ లబ్ధి కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని పెద్దది చేస్తోందని పేర్కొన్నారు. "భారత గ్రోత్ స్టోరీని అడ్డుకోవడమే యూఎస్ ఆరోపణల ఉద్దేశం," అని ఆయన అన్నారు. అదానీ గ్రూప్ కాంట్రాక్టులు పొందడంలో భారత శత్రు దేశాలను కూడా దాటగలిగిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు ఏపీలో సోషల్ మీడియా పోస్టులపై ప్రకంపనలు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో కించపర్చేలా పోస్టులు పెట్టారంటూ ఇప్పటికే అనేక మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోషల్ మీడియాలో విపరీత ధోరణులు కనిపిస్తున్నాయని.. నాయకులను, మహిళలను కించపరుస్తూ పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు సైతం పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తున్న వారిని ఎలా నియంత్రించాలనే అంశంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై తెలుగు రాష్ట్రాల్లోనే కాదు.. దేశవ్యాప్తంగా ఇదేరకమైన వ్యతిరేకత, ఆగ్రహం వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో.. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల వ్యవహారంపై కేంద్రం ప్రభుత్వం లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేసింది.. అలాంటి వాళ్ల సంగతి చూస్తామంటూ పేర్కొంది. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై సీరియస్ అయిన కేంద్రం.. అసభ్య కంటెంట్ నియంత్రించడానికి కఠిన చట్టం తెస్తామని కేంద్రం తెలిపింది. సోషల్ మీడియాలో అసభ్యకరమైన కంటెంట్‌ను తనిఖీ చేసేలా చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అంశంపై స్టాండింగ్ కమిటీ దృష్టిపెడుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు.

## నాది బీజేపీ డీఎన్ఏ

**ప్రశ్నిస్తే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారు**
**ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది**
**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**



హైదరాబాద్, నవంబర్ 27: తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బెదిరింపులు, తిట్ల పురాణాలు తప్ప ఏమీ సాధించలేదని అన్నారు. సమస్య లపై మాట్లాడితే నీ డీఎన్ఏ ఏమిటని మాట్లాడుతున్నారని, తన డీఎన్ఏ భారతీయ జనతా పార్టీ అని చెప్పారు. మిగిలిన వారి మాదిరి 10 పార్టీలు మారిన డీఎన్ఏ తనది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను డిసెంబర్ 1 నుంచి 5 వరకు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్రం నష్టపోతుందని చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ భ్రష్టుపడుతోందని... కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నిర్మాణాత్మక పాలనపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## మహారాష్ట్రలో రాష్ట్రపతి పాలన విధించాలి

**ఎంపీ సంజయ్‌రౌత్ కీలక వ్యాఖ్యలు!**

**ముంబై, నవంబర్ 27:**
మహారాష్ట్రలో తదుపరి ముఖ్యమంత్రిపై సందిగ్ధత కొనసాగుతోంది. ఈ క్రమంలో శివసేన (యూటీబీ) నేత, ఎంపీ సంజయ్‌రౌత్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ గడువు ముగిసినప్పటికీ మహాయుతి కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో విఫమైందంటూ మండిపడ్డారు. ఇప్పటి వరకూ సీఎం ఎవరు అనేది నిర్ణయించలేకపోయింది. వెంటనే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి భారీ మెజారిటీ సాధించింది. మంగళవారం (నవంబర్ 26)తో అసెంబ్లీ గడువు ముగిసింది. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు. ఇప్పటి వరకూ సీఎం ఎవరో కూడా నిర్ణయం తీసుకోలేదు. అలాంటప్పుడు ప్రభుత్వం ఏర్పాటు ఎలా సాధ్యమవుతుంది. శాసనసభ పదవీకాలం ఈ నెల 26తో ముగిసింది కనుక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి" అని సంజయ్‌రౌత్ అన్నారు.

## మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే

**మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, నవంబర్ 27:** మత మార్పిళ్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మతంపై విశ్వాసం లేకుండా కేవలం రిజర్వేషన్ ప్రయోజనాలను పొందేందుకు మత మార్పిడికి పాల్పడడం రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. క్రైస్తవ మతానికి చెందిన ఓ మహిళకు షెడ్యూల్డ్ కుల ధ్రువీకరణ పత్రాన్ని నిరాకరిస్తూ మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. కేవలం రిజర్వేషన్ ప్రయోజనాల కోసం నమ్మకం లేకపోయినా మతం మార్చుకోవడాన్ని సుప్రీం కోర్టు అనుమతించదని జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ ఆర్ మహదేవన్ బెంచ్? పేర్కొంది. ఇలా చేయడం కోటా విధానం ప్రాథమిక, సామాజిక లక్ష్యాలను బలహీనపరిచినట్లే అవుతుందని తెలిపింది. అలా చేయడం బలహీన వర్గాల కోసం ఉద్దేశించిన రిజర్వేషన్ల విధానాల స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, అది రాజ్యాంగాన్ని మోసం చేయడమే అవుతుందని అభిప్రాయపడింది. హిందూ తండ్రికి, క్రైస్తవ తల్లికి పుట్టిన సెల్వరాణి అనేఓమహిళ క్రైస్తవురాలిగా బాప్టిజం తీసుకుంది. ఆ తర్వాత తాను హిందువుగా ప్రకటిం చుకుంది. 2015లో పుదుచ్చేరిలోని అప్పర్ డివిజన్ కర్క్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ సర్టిఫికెట్ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించింది.

## నవంబర్ 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట

**డిసెంబర్ 7 వరకు కొనసాగిస్తాం**
**విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టింది**
**సీఎం ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోవడం లేదు**
**ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలో అధ్యయన కమిటీ వేస్తున్నాం**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**తొలి సమయం హైదరాబాద్, నవంబర్ 27:**
తప్పు ఒప్పుకొని వెనక్కి తగ్గినంత మాత్రాన రేవంత్ రెడ్డి కిరీటం ఏమీ పడిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దిలావర్‌పూర్‌లో రైతుల దెబ్బకు దిగొచ్చిన రేవంత్ రెడ్డి లగచర్లలోనూ లెంపలేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వెంటనే లగచర్లలో... అల్లుడి కోసం... అదానీ కోసం... ఇండస్ట్రియల్ కారిడార్ ముసుగులో పెడుతున్న ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకులైన గిరిజనుల భూములను దొంగచాటుగా బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలని పేర్కొన్నారు. అక్కడ శాంతిని నెలకొల్పాల్సి ఉందన్నారు.ఢిల్లీలో రైతుల సంఘటన శక్తిలో ఉన్న బలం ముందు దేశ ప్రధాని కూడా చివరికి వెనక్కి తగ్గిన చరిత్ర మన కళ్ళ ముందు ఉందని కేటీఆర్ రాసుకొచ్చారు. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్ రెడ్డి.. తన మొండి వైఖరి వల్లే నిన్న నిర్మల్‌లో ఇథనాల్ మంటలను రాజేశారని ఆరోపించారు. తలకు మాసిన ఆలోచనలతో రేపు రేవంత్ ఏ జిల్లాలోని... ఏ పచ్చని పంట పొలాల్లో ఎలాంటి బాంబు పేలుస్తారోననే భయం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులందరిలో వ్యక్తమవుతోందన్నారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం... వారి మనోభావాలను గౌరవించడమనేది పాలకుడి ప్రాథమిక విధి అని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే నిర్మల్ తరహాలోనే... సొంత నియోజకవర్గంలో లగచర్ల సమరానికి ఫుల్ స్టాప్ పెట్టాలని హితవు పలికారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాల్లేవు

**మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానానిదే నిర్ణయం**
**ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడి**



**తొలి సమయం హైదరాబాద్, నవంబర్ 27:**
తెలంగాణలో కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తమలో విభేదాలు అంటూ పసలేని విమర్శలు చేస్తే ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాకుల్లా అరుస్తున్నారని విమర్శించారు. మంత్రివర్గ విస్తరణ విషయమై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కాగా, మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకోవడానికి రుణ సదుపాయం కల్పిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. హైడ్రా, మూసీ విషయంలో పూర్తిగా ఆలోచించాకే ముందుకు పోతున్నామన్నారు. మూసీ ప్రాజెక్టు విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నేతలు వేలాది ఎకరాలు కాజేశారన్నారు. బీఆర్ఎస్ నేతలు కాజేసిన భూముల వివరాలను బయటకు తీస్తామన్నారు.

## 52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు

**నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, నవంబర్ 27:**
ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ?

భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు.

మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్లు విచ్చలవిడిగా ఎక్కడిక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు.




# వీరంతా జర్నలిస్టులు కాదు

**మీడియా పేరుతో లోగోలతో యూట్యూబ్ ఐడి పెట్టుకొని, చెలామణి అవుతున్నవారు జర్నలిస్టులు కాదని హైకోర్టు సంచలన తీర్పు..**

- **కనీస డిగ్రీ అర్హత లేకుంటే రిపోర్టర్ కానే కాదు**
- **పదవ తరగతి చదవని వారు కూడా ప్రథమ పత్రికలకు రిపోర్టర్లు కావడం దారుణం..**
- **నిజమైన జర్నలిస్టుల మనుగడకు ఫేక్ జర్నలిస్టులు ప్రతిబంధకంగా పనిచేస్తున్నారు**
- **రిపోర్టర్స్ ముసుగులో అక్రమంగా ప్రభుత్వభూములు, ఇండ్ల స్థలాలను కొట్టేస్తున్నారు..**
- **దాదాపు 75 శాతం మంది అర్హత లేని వాళ్లే రిపోర్టర్ గా చలామణి**
- **వాట్సాప్ గ్రూప్ బ్యాచ్ రిపోర్టర్లు-వివాదాలు, వ్యక్తిగత అల్లర్లకు ఆజ్యం పోస్తున్నారు**




**తొలి సమయం మహబూబాబాద్ నవంబర్ 27:** సీనియర్ జర్నలిస్టు గొడుగు శ్రీనివాస్ హైకోర్టు తీర్పున అనుసరిస్తూ... ఓ వాట్సాప్ లో వెలువడిన కథనం ప్రకారం జర్నలిజం విలువలను కాపాడుకోవాలంటే ఇలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఆయన చెప్పిన ప్రకారం.. ఫేక్ జర్నలిస్టులు కూసే గాడిద మేసే గాడిదను చెడగొట్టినట్లు, ఎంకి పెళ్లి ముత్తి సావు కొచ్చినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నిజమైన జర్నలిస్టుల మనుగడకు ఫేక్ జర్నలిస్టులు ఫేక్ జర్నలిస్టులు ప్రతిబంధకంగా పనిచేస్తున్నారని అంటున్నారు.. అర్హత ఉండదు, అక్షరం రాయడానికి రాదు, ఒక సమస్య గుర్తించడం తెలియదు, యూట్యూబ్ ఛానల్ పెట్టుకొని సీఈఓలు గా బురిడీ కొడుతుంటారు అన్నారు ఆర్ ఎన్ ఐ అనుమతులు లేని పత్రికలు ఐడి కార్డు సృష్టించి రిపోర్టర్లను జాయిన్ చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు ఇప్పుడు ఇది సర్వసాధారంగా మారింది అన్నారు మార్కెట్లో చాలా పత్రికలకు ఆర్.ఎన్.ఐ గుర్తింపు లేదు అన్నారు . వాటిలో పనిచేసే రిపోర్టర్లు నకిలీ రిపోర్టర్ గా పరిగణించబడతారు అని తెలుసుకోవాలి అన్నారు. జర్నలిస్ట్ అని చెప్పు కొనే వారికి తగిన అర్హతలు ఉండాలి అన్నారు. నేడు పుట్ పాత్ పూల బండి నడుపు వారినుంచిమెకానిక్ పని చేసే వారు కూడా జర్నలిస్టు అంటూ చెప్పుకు తిరుగు తున్నారు అన్నారు. జర్నలిజంలో ఉండే వారు కనీస విద్యా అర్హత డిగ్రీ ఉండాలి అనే భయం లేకుండా సంచరించడం వ్యవస్థ కు మంచిది కాదు అన్నారు,అది కూడా సంస్థ ఐడి పొంది ఉండాలనే నియమాలు ఉన్నాయి . కొన్ని ప్రధాన పత్రికలలో పనిచేసే వారు కనీసం పదవ తరగతి కూడా పాస్ కానీ వాళ్లు జర్నలిస్టులు అయిపోయారు అన్నారు.ప్రభుత్వ స్థలాలు కొట్టేస్తున్నారు అన్నారు, ప్రభుత్వం ఇస్తున్న ఇండ్ల స్థలాలు అక్రమ పద్ధతిలో కొట్టేస్తున్నారు అన్నారు, మీడియా సంస్థలకు డబ్బులు కట్టి అక్రీడిడేషన్ కార్డు కొనుక్కొని జర్నలిస్టు లకు ఇచ్చే రాయితీలకు గండి కొడుతూ నిజమైన జర్నలిస్టుల పొట్టలు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్షరం విలువ తెలియని వారు కూడా జర్నలిస్టులుగా కొత్త అవతారం ఎత్తుతున్నారు.అన్నారు ఇటీవల ఓ యూట్యూబ్ అతను ప్రభుత్వ ఉద్యోగులను బెదిరించి జైలు పాలు అయిన సంఘటన వెలుగులోకి ఒచ్చింది అన్నారు దాదాపు 75 శాతం మంది నకిలీ రిపోర్టర్లే రాజ్యమేలుతున్నారు. వాట్సప్ గ్రూపులలో వచ్చిన వార్తలు యధావిధిగా పెట్టి రిపోర్టర్ అంటూ పెట్రేగి పోతున్నారు అన్నారు లియూట్యూబ్ ఛానల్, టీవీ, ఆర్ ఎన్ ఐ అనుమతి లేని పత్రికల కు రిపోర్టర్లు అనుకునే వాళ్ళు కోర్టు చెప్పిన తీరు ద్వారా వారు జర్నలిస్టు లు కారని స్పష్టం అవుతుందిఅన్నారు. కనుక వార్త రాయలేని వ్యక్తులు టివిల సంస్థల పేరున జర్నలిజం విలువలు నీరుగార్చకుండా తగిన చర్యలు చేపట్టాలిఅన్నారు .కనీస డిగ్రీ అర్హతలు ఉన్న వాళ్లకు డిపిఆర్ఓల సమక్షంలో రాత పరీక్షలు నిర్వహించి పాసైన వారికే అక్రిడేషన్ కార్డు జారీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి అనే అభిప్రాయాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు..

**గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్**
**సీనియర్ జర్నలిస్ట్**
**(ఒక వాట్సాప్ కథనం సౌజన్యంతో)**

# ఒవైసీ నిర్మాణాల్ని రేవంత్ రెడ్డి ఎందుకు కూల్చడం లేదు?

**మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్**

**హైదరాబాద్, నవంబర్ 27:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేద, మధ్యతరగతి వర్గాల ఇళ్లను కూల్చేస్తున్నాడని, కానీ కాంగ్రెస్ ఉన్నత వర్గం, వారి బీఆర్ఎస్ మిత్రపక్షం, ఒవైసీ సోదరుల విశాలమైన అక్రమ నిర్మాణాలను, రాజభవనాల వంటి ఫాంహౌస్‌లను మాత్రం కూల్చడం లేదని మాజీ ఎంపీ, బీజేపీ నేత బూర నర్సయ్య గౌడ్ విమర్శిం చారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన, భూసేకరణ, రహదారుల పేరుతో ఫార్మా కంపెనీల పేరుతో భూములు లాక్కుంటున్నారని మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ నిర్వాసి తులకు న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశమ న్నారు. రాష్ట్రంలో ప్రజలు బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మూసీ ప్రక్షాళన చేపట్టినా దానిని పూర్తి చేసేది మాత్రం తమ బీజేపీ ప్రభుత్వమేనని వ్యాఖ్యానించారు. అయితే మూసీ ప్రక్షాళన కంటే ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సూచించారు. కులగణన నివేదిక రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో వరుస ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తోందన్నారు. హర్యానా, మహారాష్ట్రలో బీజేపీ సర్వేలకు భిన్నంగా విజయం సాధించిందన్నారు. ఝూర?ండ్, జమ్ము కశ్మీర్‌లలో తమకు ఓటు బ్యాంకు పెరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆయా రాష్ట్రాలలో 50 సీట్లు కూడా గెలవలేద న్నారు. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ నాయక త్వంపై ప్రజలకు విశ్వాసం లేదని విమర్శిం చారు.రేవంత్ రెడ్డి డిమోలిషన్ మ్యాన్ అని, అంటే కూల్చివేతల మనిషి అని బూర నర్సయ్య గౌడ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ పరిస్థితి పెనం నుంచి పొయ్యి మీద పడినట్లయిందని వ్యాఖ్యానించారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలలో గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి... ప్రజలను మోసం చేసిందన్నారు.


# గంజాయి విక్రయిస్తే సంక్షేమ పథకాలు కట్

**- ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం - గంజాయి నిర్మూలనకు సరికొత్త వ్యూహం**

**- నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్ గా నామకరణం**

**అమరావతి, నవంబర్ 27:** గంజాయి విక్రయాలకు చెక్ పెట్టేందుకు ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. గంజాయి అమ్మే వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు నిలిపివేయాలని నిర్ణయించింది. నార్కోటిక్స్ నియంత్రణపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ బుధవారం భేటీ అయ్యింది. ఈ భేటీలో మంత్రి లోకేశ్ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. అలాగే యాంటీ నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు, సచివాలయాల పరిధిలో 10 మందితో ఈగల్ కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈగల్ కమిటీల్లో మహిళా సంఘాలు, ఆశా వర్కర్లను భాగస్వామ్యం చేయాలని సూచించారు.అమరావతి సచివాలయంలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన బుధవారం ఏపీ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్ పేరును 'ఈగల్'గా మార్చడంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. టాస్క్ ఫోర్స్ విధివిధానాలతో పాటు కీలక నిర్ణయాల దిశగా సబ్ కమిటీ సమాలోచనలు జరిపింది. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల కమిటీ భేటీలో మంత్రి నారా లోకేశ్, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మంత్రులు సంధ్యారాణి, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ కట్టడి చేయడంతోపాటు బాధితులను ఆ వ్యసనం నుంచి బయటపడేయడం, గంజాయి సాగు, మత్తుపదార్థాల విక్రేతల మీద కఠిన చర్యలు తీసుకోవడంపై కేబినెట్ సబ్ కమిటీలో చర్చించారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాల అమలుకు యాంటీ నార్కోటిక్స్ ?టాస్క్?ఫోర్స్?ఏర్పాటు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఈ టాస్క్?ఫోర్స్ ?విధివిధానాలతోపాటు మరికొన్ని కీలక నిర్ణయాలను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని మంత్రులు నిర్ణయించారు. ఉత్తరాంధ్ర జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగును అరికట్టేందుకు పోలీసులు స్మార్ట్ వర్క్ చేస్తున్నారు. అటవీ ప్రాంతాల్లో సాగు చేస్తున్న గంజాయిని అరికట్టేందుకు టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల సాయంతో గంజాయి సాగుదారుల ఆట కట్టిస్తున్నారు. డ్రోన్ల సాయంతో గంజాయి పంటను గుర్తించి ధ్వంసం చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో డ్రోన్లతో గంజాయి సాగును అరికట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు.

## అనుముల వారి వివాహ వేడుకలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి





**తొలి సమయం తొర్రూరు నవంబరు 27:** శంషాబాద్ జిఎంఆర్ అరేనా లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు అనుముల జగదీశ్వర్ రెడ్డి రజిత దంపతుల కూతురు, రితిక అభివృద్ధి వివాహ మహోత్సవ వేడుకల్లో.. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి ఝూన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.. నూతన వధూవరులను ఆశీర్వదిం చారు ఆమెతో పాటుగా రాష్ట్ర సలహాదారు ఏం నరేందర్ రెడ్డి ఈ వేడుకలో పాల్గొన్నారు.

## ఎంఈవోలు రోజుకో పాఠశాల సందర్శించాలి

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి**
**కలెక్టర్ పమేలా సత్పతి**

**తొలి సమయం, కరీంనగర్**
తమ మండలంలోని రోజుకో పాఠశాల సందర్శిస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. ఎంఈఓలకు సూచించారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేటప్పుడు కార్మికులు.. అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. సరుకుల నిల్వ గది, రికార్డులు పరిశీలించి నాణ్యత పాటిస్తున్నారో.. లేదో చూడాలన్నారు. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకోవాలన్నారు.వీలైతే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా పాఠశాలకు రప్పించి వారి సమక్షంలో భోజనం చేయాలన్నారు. పౌష్టికాహారం విషయంలో రాజీ పడొద్దని.. మెనూ పాటించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించొద్దన్నారు.విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆర్ఎంపీల వద్దకు వెళ్లకుండా పీహెచ్ సీ వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యా యులు.. పాఠాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించేలా చర్యలు చేపట్టాలని ఎంఈఓలకు సూచించారు.హాస్టల నిర్వహణపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు.డీఈఓ జనార్ధన్ రావు, వివిధ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నుండి విముక్తికై అవగాహన సదస్సు

**తొలి సమయం, కరీంనగర్**
జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ గారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల సుభాష్ నగర్ లో అవగాహన సదస్సు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల, సైబర్ నేరాలు మరియు వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు బాల్యవివాహాలను నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఒకవేళ బాల్యవివాహాల గురించి సమాచారం అందించవలసిందిగా కోరారు, బాల్యవివాహాలను అరికట్టడానికి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగరంలోని వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హోమ్ ను సందర్శించారు, ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో మరియు స్వాధార్ హోమ్ లో పండ్ల పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి గారితో పాటు లీగల్ డిఫెన్స్‌కౌన్సిల్ తణుకు మహేష్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,వృద్ధాశ్రమము,స్వాధార్‌హోంసిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష

**ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు**

**తొలి సమయం, కరీంనగర్**
భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష లాంటిదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు అన్నారు. తెలుగు భాషా విభాగం ఆధ్వర్యంలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత అధ్యయన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి అధ్యక్షతన బుధవారం రోజున కరీంనగర్ లోని స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృత భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని ,దేశానికి తలమానికంగా చెప్పే రామాయణ,మహాభారత,పురాణైతిహాసాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయన్నారు. సంస్కృతం అమృత భాష అని, భారతీయ సంస్కృతికి మూలం అని చెప్పారు.విదేశాల్లో సంస్కృత వైజ్ఞానిక గ్రంథాల అధ్యయనము పరిశోధన జరుగుతోందని, విదేశీయులు ఎందరో సంస్కృతం నేర్చుకోవడానికి మొగ్గు చూపెడుతున్నారన్నారు.

# ఆడపిల్లల లోటు – సమాజానికి చేటు

## జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్





**తొలి సమయం కలెక్టరేట్ నవంబరు 27:**
సమాజంలో స్త్రీ – పురుషులు ఇరువురు సమానమే అని స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని నిజానికి పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు. శ్రీ చైతన్య పారా మెడికల్ వొకేషనల్ కాలేజీ మహబూబాబాద్ నందు పి.సి.పి.యన్.డి.టి చట్టం పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమము లో ఆయన మాట్లాడుతూ ఈనాడు అన్ని రంగాలలో స్త్రీలు, పురుషులతో పోటీ పడుతున్నారని అయినా మన సమాజంలో ఆడ శిశువులపట్ల అనాదరణ ఇంకా తగ్గలేదని పుట్టబోయేది ఆడ శిశువని తెలియగానే కొన్ని సందర్భాలలో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సహజంగానే స్త్రీలకి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ. చాలా దేశాలలో బాలికలు – స్త్రీల సంఖ్య బాలురు –పురుషుల సంఖ్య కన్నా ఎక్కువగా ఉందని. మన దేశంలో ఒక్క కేరళ రాష్ట్రంలో మాత్రమే స్త్రీల సంఖ్య పురుషుల కంటే అధికంగా ఉందని. అక్కడ దాదాపు సంపూర్ణ అక్షరాస్యత, సమాజంలో స్త్రీకి గౌరవముండటం కారణం కావచ్చును మన దేశంలోని యితర రాష్ట్రాలలో మాత్రము స్త్రీల సంఖ్య పురుషుల సంఖ్య కంటే తక్కువ అన్నారు. దీనికి తోడు 'స్త్రీ భ్రూణ హత్యలు' అంటే పుట్టబోయేది ఆడ శిశువని తెలుసుకొని గర్భస్రావం చేయించుకోవటం ద్వారా హత్య చేయటము చాలా విచారించవలసిన విషయం అని ఆధునిక వైద్య శాస్త్రంలో సాధించిన ప్రగతి వలన గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిని పరీక్షించేందుకు అనేక ఆధునిక వైద్య పరికరాలు, సౌకర్యాలు, ప్రక్రియలు, పరీక్షలు చౌకగా అందుబాటులో ఉన్నాయని ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. కానీ కొన్ని సాంఘిక కట్టుబాట్లు, దురాచారాలవల్ల ఆడపిల్లకి జన్మనిచ్చేందుకు వెనుకాడే తల్లిదండ్రులు, సంబంధీకులు, వారి బలహీనతలని స్వలాభానికి వాడుకొనే స్వార్ధపర సంస్థలు, వ్యక్తులు ఈ సౌకర్యాలని దుర్వినియోగ పరుస్తున్నాయి.

దీనిని అరికట్టాలనే సదుద్దేశంతో భారత ప్రభుత్వం వారు ఒక చట్టాన్ని అమలులోనికి తెచ్చినారన్నారు. 'గర్భధారణ పూర్వ మరియు గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేద) చట్టం, 1994 లో రూపొందించారని తెల్పుతూ ఈ చట్టం ప్రకారం ఎవరైనా ఉద్దేశ పూర్వకముగా అతిక్రమించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు.చైతన్య పారా మెడికల్ కళాశాల చైర్మన్ మొజెస్ మాట్లాడుతూ తమ కళాశాల లో చదువుతున్న పారా మెడికల్ విద్యార్థులు రాబోయే కాలంలో వారి వారి పని ప్రదేశము లో చట్టము అతిక్రమించినట్లు గుర్తిస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు వెంకటేశ్వర్ రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుమల దాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామక్రిష్ణ, పారా మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలి

**ఆశ్రమ పాటశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టాలి**

**ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా వైద్యం అందించాలి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**తొలి సమయం కలెక్టరేట్ మహబూబాబాద్ నవంబర్ 27 :**
ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు శుద్ధి చేసిన ధాన్యం కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం కొత్తగూడ మండలం పోగుల్లపల్లి, ఓటాయి, రేన్యాతండ, సాయిరెడ్డిపల్లి, గంగారం మండలం కోమట్ల గూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగాకుండా కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యం మ్యాచ్చర్ వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. అక్కడ పనిచేస్తున్న అగ్రికల్చర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లతో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం, రైతుల వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు. కొనుగోలు విషయంలో ఎలాంటి అవకతవకులు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మేర తేమ, తాలు,చెత్త లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకురావాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక ద్రుష్టి సారించాలన్నారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని మద్దతు ధర పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు పై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కొత్తగూడ మండలంలోని సాయి రెడ్డీ పల్లి, గంగారం మండల ఆశ్రమ పాటశాల, కస్తూరిభా గాందీ బాలికా విద్యాలయాలను తనిఖీ చేసి భోధనా తరగాతులను, డైనింగ్ హాలును, కిచెన్ షెడ్, టాయిలెట్ లను పరిశీలించి చుట్టూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విద్యార్థుల యొక్క నైపుణ్యతను అడిగి తెలుసుకున్నారు. గంగారం పి.హెచ్.సి ని తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్ లకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులను అందుబాటులో ఉంచుకొని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని డాక్టర్ లకు, సిబ్బందికి ఆదేశించారు.



# పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్‌ల ప్రత్యేక దృష్టి..

**వీడియో కాన్ఫరెన్స్లో భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తొలి సమయం, కరీంనగర్, నవంబర్27 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టుల విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశాలపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ విషయమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమను సంప్రదించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని



ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్– 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.

## అమరజీవి పోటు ప్రసాద్‌కు విప్లవ జోహార్లు

**- నేదునూరి రాజమౌళి బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి**

**- మూడెం రాజేందర్ గౌడ్ గీతా కార్మిక సంఘ నాయకులు**

**తొలి సమయం వరంగల్ నవంబర్ 27:**
భారత విప్లవోద్యమంలో ఉద్యమ నేతగా విద్యార్థి ఉద్యమంలో యువజన పోరాటంలో చిన్నతనము నుండే విప్లవ భావాలను ఆకలింపు చేసుకుని తిరుగుబాటే ఆయుధంగా విద్యార్థి యువజన రాష్ట్ర నేతగా పూర్తి కాలం పార్టీ ప్రజాసంఘాలలో పనిచేస్తూ ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా కొనసాగుతున్న నేపథ్యంలో పోటు ప్రసాదు బుధవారం రోజున ఖమ్మంలో వాకింగ్ చేస్తూ అమరత్వం కావడం విచారకరం బాధాకరం పోటు ప్రసాదు మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబం నాకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతతో నిరంతరం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని చైతన్యాన్ని నింపినటువంటి మహోన్నతమైన వ్యక్తి పోటు ప్రసాద్ ఆకస్మిక మరణం కామ్రేడ్స్ లో దుఃఖాన్ని నింపినప్పటికీ మరింత పట్టుదలతో శ్రామిక ప్రజల విముక్తి కొరకు పని చేయడమే నిజమైన నివాళి అని వ్యక్తం చేస్తున్నాం

## ఉపాధ్యాయులు బోధనకు దూరం అవుతున్నారు

**ప్రభుత్వ స్కూల్స్‌పై తల్లిదండ్రులు అసంతృప్తికి లోనవుతున్నారు**

**తొలి సమయం ఇల్లందు నవంబర్ 27:**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన విధులు పట్టుదలతో కష్టపడి నిర్ణయించిన సమయంలో పూర్తి చేసిన ఉపాధ్యా యులకే.. తిరిగి ఆన్లైన్ నమోదు బాధ్యతలు ఒప్పజెప్పడం వలన.. ఉపాధ్యా యులు బోధనకు దూరం అవుతు న్నారని. విద్యార్థుల తల్లిదండ్రులు అసంతృప్తికి లోనవుతున్నారని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత హరిలాల్ నాయక్ ఓ ప్రకటనలో తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. సర్వే ఫామ్స్ ఆన్లైన్లో నమోదు చేసే కార్యక్రమాన్ని ఉపాధ్యాయులను ఒప్పజెప్పడాన్ని ప్రభుత్వం విరమించు కోవాలని అన్నారు.. అసలే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు ప్రక్రియ రోజు రోజుకు బలహీనపడుతూ స్కూల్లు మూత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ పాఠశాలల మనుగడకు అంత మంచిది కాదు అన్నారు, ప్రతిసారి ఏదో ఒక కారణం చేత ప్రభుత్వ ఉపాధ్యాయులకు బాధ్యతలు అప్ప చెప్పడం వలన ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు వ్యతిరేక భావన పెరుగుతోందని అన్నారు సెలవు దినాలలో సర్వే నిర్వహిం చేందుకు ఎన్యుమటర్స్ కు సి సిఎల్స్ ఇవ్వాలని అన్నారు, సర్వే హనరోరియంను వెంటనే ఇవ్వాలని కోరారు..

## సంపన్న దళితుల తొక్కిసలాట.. పేద దళితుల అనాధ అనే పుస్తకాన్ని కుంజా ధర్మారావుకు బహుకరించిన కవి




**తొలి సమయం ఇల్లందు నవంబర్ 27:**
సంపన్న దళితుల తొక్కిసలాట– పేద దళితుల అనాధ అనే పుస్తక రచయిత, బిజెపి జాతీయనాయకులు. మరియు ఆల్ ఇండియా దళిత్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చి. నా. రాము బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బిజెపి భద్రాచల నియోజకవర్గ అభ్యర్థి మాజీ జెడ్పిటిసి కుంజ ధర్మారావుకు పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కవి మాట్లాడుతూ.. దళితుల స్థితిగతులను, దేశంలో వారి అస్తిత్వం కోసం దిశా నిర్దేశం చేసి అనేకవిషయాలు ఏకరుపెట్టారు. ఈ కార్యక్రమంలో కొల్లిపాక నరసింహారావు, ఒకే వెంకన్న సోడే నాగరాజు, కారం రాజు, సూడే చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**వివాహ వేడుకలో సీఎం రేవంత్ రెడ్డితో టిపిసిసి**

## ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి



**తొలి సమయం డిస్క్ హైదరాబాద్ నవంబర్ 27:**
సి ఏం రేవంత్ రెడ్డి సోదరుడు అనుమల జగదీష్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, సిఎం రేవంత్‌రెడ్డితో అన్యోన్యంగా కనిపించడం ప్రత్యేక తను సంతరించుకున్నది.

# 52 లక్షల టీడీపీ సభ్యత్వాల నమోదు

### నారా లోకేశ్ ను అభినందించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, నవంబర్ 27:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టీడీపీ సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి వారి కష్టానికి తగిన గుర్తింపును ఇచ్చామని అన్నారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామని చెప్పామని, చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. ఇక, కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకువచ్చామని చంద్రబాబు వెల్లడించారు. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయని... ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు. యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు.

# వరంగల్ జిల్లాలో జడ్పీల గందరగోళానికి తెర

### అర్బన్, రూరల్ జిల్లా పరిషత్తుల్లో మార్పులు
### హనుమకొండ, వరంగల్ జడ్పీల ఏర్పాటు
### స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**తొలి సమయం వరంగల్, నవంబర్ 27:** రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు ఏర్పాటు చేయగా.. ఆ తరువాత కొంత కాలానికి మండలాల మార్పులు, చేర్పులతో వాటి పేర్లు హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా మార్చిన విషయం తెలిసిందే. కానీ జడ్పీల్లో మార్పులు చేయకపోవడంతో ఇన్ని రోజులు హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గా కొనసాగింది. దీంతో ప్రజలు, ప్రజా ప్రతినిధులతో పాటు ఆఫీసర్లలో కూడా గందరగోళం నెలకొంది. ఇప్పటికే జిల్లా ప్రజా పరిషత్తు పాలకవర్గాల గడువు ముగిసిపోవడం, తొందర్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించనున్న తరుణంలో ప్రభుత్వం మారిన మండలాల పరిధిలోనే హనుమకొండ, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్తులను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి జీవో ఎంఎస్ నెంబర్ 68ను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2016లో జిల్లాల పునర్విభజన చేపట్టింది. ఇందులో ఉమ్మడి వరంగల్ ను మొదట ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలను ఏర్పాటు చేయగా.. 2019లో మరోసారి జిల్లాల పునర్విభజన చేపట్టి ములుగు జిల్లాను కూడా ఏర్పాటు చేసింది. ఉమ్మడి వరంగల్ లో ఆరు జిల్లాలు ఏర్పాటయ్యాయి. ఇదిలాఉంటే వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల ఏర్పాటు సమయంలోనే కొంత అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. రెండు జిల్లాలను ఒకటిగా చేయాలనే డిమాండ్లు వినిపించాయి. కానీ ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల పేరునైనా మార్చాలనే వాదనలు వినిపించాయి.దీంతో 2021 జూన్ లో హనుమకొండలో నిర్మించిన కలెక్టరేట్ ఓపెనింగ్ కోసం వచ్చిన అప్పటి సీఎం కేసీఆర్.. రెండు జిల్లాల పేరును మార్చుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు 2021 ఆగస్టు 12న మండలాల మార్పులు, చేర్పులతో వరంగల్ అర్బన్ జిల్లాను హనుమకొండ జిల్లాగా, వరంగల్ రూరల్ జిల్లాను వరంగల్ జిల్లాగా మారుస్తూ ఆ వెంటనే ఉత్తర్వులు కూడా ఇచ్చారు. కానీ మండలాలు మారినా జడ్పీల విభజన జరగకపోవడంతో హనుమకొండ జడ్పీ వరంగల్ అర్బన్ గా, వరంగల్ జడ్పీ వరంగల్ రూరల్ గానే కొనసాగుతూ వచ్చాయి. దీంతో కొంతమేర గందరగోళం ఏర్పడింది.వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ రెండు జిల్లాల పరిధిలో మొత్తంగా 27 మండలాలు ఉన్నాయి. కాగా వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ నుంచి హనుమకొండ, వరంగల్ జిల్లాల ఏర్పాటు సమయంలో 14 మండలాలతో హనుమకొండ రెవెన్యూ జిల్లాగా ఏర్పాటైంది. 13 మండలాలతో వరంగల్ రూరల్ జిల్లా ఆవిర్భవించింది.కానీ అప్పటికే జిల్లా పరిషత్తు పాలక మండళ్లు కొనసాగుతుండగా, ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండానే పాత పద్ధతిలోనే జడ్పీలను కొనసాగించింది. వాస్తవానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి హనుమకొండ జిల్లాలో వచ్చే రెండు మండలాలు, వరంగల్ జిల్లాకు చెందిన రెండు మండలాలను మినహాయించి ప్రత్యేకంగా 12 మండలాలతో హనుమకొండ, 11 మండలాలతో వరంగల్ జడ్పీలను ఏర్పాటు చేయాల్సి ఉంది. హనుమకొండ జిల్లా పరిధిలో హనుమకొండ, కాజీపేట మండలాలు, వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్, ఖిలావరంగల్ మండలాలు పూర్తిగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఆ మండలాలు పోనూ హనుమకొండ జిల్లా పరిధిలో 12, వరంగల్ జిల్లా పరిధిలో 11 మండలాలు ఉన్నాయి. ఇప్పుడు అవే మండలాలలో జడ్పీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది.దాని ప్రకారం హనుమకొండ జిల్లా పరిషత్తు పరిధిలో 12 మండలాలు ఉండగా.. అందులో ఐనవోలు, హసన్ పర్తి, ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, శాయంపేట మండలాలు ఉన్నాయి. వరంగల్ జడ్పీ పరిధిలో 11 మండలాలు ఉండగా.. అందులో గీసుకొండ, సంగెం, వర్ధన్నపేట, పర్వతగిరి, రాయపర్తి, నర్సంపేట, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ మండలాలున్నాయి.


# యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం

### రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్
### స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై సమీక్ష

**అమరావతి, నవంబర్ 27:** స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# రాజ్యసభ రేసులో కూటమి కీలక నేతలు

### మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి
### మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం
### దాదాపు ఖరారైనట్టు చెబుతున్న నేతలు
### మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ
### జనసేన నుంచి నాగబాబుకు అవకాశం?




**అమరావతి, నవంబర్ 27:** ఆంధ్రప్రదేశ్ కూటమి నేతల్లో రాజ్యసభ రేస్ మొదలైంది. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది ఎలక్షన్ కమిషన్. దాంతో, కూటమి పార్టీల మధ్య వేడి రాజుకుంది. మరి, మూడు సీట్లను సమానంగా ముగ్గురూ పంచుకుంటారా? లేక లెక్కల ప్రకారం ముందుకెళ్తారా?. అసలు, రాజ్యసభ రేస్‌లో ఎవరున్నారు?. ఏ పార్టీ నుంచి ఎవరు సీటు ఆశిస్తున్నారనేది హాట్ టాపిక్ గా మారింది..ఏపీలో రాజ్యసభ రేస్ ఉత్కంఠ రేపుతోంది. రాజ్యసభ సభ్యత్వం కోసం పోటీపడుతున్నారు కూటమి నేతలు.. అయితే, మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి దాదాపు ఖరారైనట్టు చెబుతున్నారు.. మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని.. మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ ఉందని అంటున్నారు. ఇక.. టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నట్టు సమాచారం..! అలాగే, జనసేన నుంచి నాగబాబు.. బీజేపీ నుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రేస్‌లో ఉన్నట్టు చెబుతున్నారు.అయితే.. ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండింటికి నాలుగేళ్ల చొప్పున పదవీకాలం ఉండగా.. ఒక్కదానికి మాత్రం కేవలం రెండేళ్ల టర్మ్ మాత్రమే మిగులుంది. దాంతో, నాలుగేళ్లు పదవీకాలం ఉన్న సీట్ల కోసమే పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. నాలుగేళ్ల టర్మ్ ఉన్న సీట్లలో ఒకటి టీడీపీకి ఖరారైందట. రీసెంట్‌గా రాజ్యసభకు రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావే.. మళ్లీ ఈ సీటును దక్కించుకోబోతున్నట్టు సమాచారం.నాలుగేళ్ల టర్మ్ ఉన్న రెండో సీటు కోసం విపరీతమైన పోటీ నడుస్తోంది. ఈ సీటును జనసేనకు ఇస్తే మెగా బ్రదర్ నాగబాబుకు అవకాశం ఇవ్వొచ్చని టాక్. ఒకవేళ రెండేళ్ల టర్మ్ సీటును గాని జనసేనకు కేటాయిస్తే మాత్రం నాగబాబు తప్పుకోవచ్చనే మాట వినిపిస్తోంది. ఇక, బీజేపీ నుంచి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పేరు ప్రచారంలో ఉంది. కిరణ్‌కు బీజేపీ అధిష్టానం హామీ ఇచ్చిందని.. కచ్చితంగా సీటు దక్కొచ్చని అంటున్నారు. ఇక, టీడీపీ నుంచి సీనియర్ లీడర్లు కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నారు. కాకినాడకు చెందిన సానా సతీష్ కూడా పోటీలో ఉన్నట్టు తెలుస్తోంది. నామినేషన్లకు ఇంకా మూడ్రోజులు మాత్రమే టైముంది. ఈనెల 30లోపు నామినేషన్లు దాఖలు చేయాల్సి ఉంది. మరి, మూడు సీట్లను మూడు పార్టీలూ సమానంగా పంచుకుంటాయా? లేక లెక్క మారుతుందా?. మరో మూడ్రోజుల్లో తేలిపోనుంది. గతంలో 2014 ఎన్నికల తర్వాత ఏపీలో బీజేపీతో కలిసి అధికారం పంచుకున్నప్పుడు ఆ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లను ఇచ్చింది.. అనే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనకు ఏపీ అసెంబ్లీ, మండలితో పాటు లోక్‌సభలో కూడా ప్రాతినిధ్యం ఉంది. రాజ్యసభలో కూడా ఆ పార్టీ అడుగు పెడితే మొత్తం అన్ని చట్టసభల్లో జనసేన ఖాతా తెరచినట్లవుతుంది. జనసేనతో పాటు టీడీపీకి కూడా ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం లేదు. ఈ మూడు రాజ్యసభ బెర్తులు ఏ పార్టీ ఖాతాలో వెళతాయి.. అదృష్ట జాతకులు ఎవరౌతారు అనేదే అత్యంత ఆసక్తికరం.అయితే, గత కొన్నేళ్లుగా రాజ్యసభలో టీడీపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. దీంతో తిరిగి పూర్వ వైభవం దిశగా ప్రస్తుతం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముగ్గురు వైఎస్ఆర్సీపీ సభ్యులు రాజీనామా చేయడంతో ఏర్పడ్డ మూడు ఖాళీల విషయంలో సీఎం చంద్రబాబు నిర్ణయం ఎలా ఉండబోతుంది అనేది.. ఆసక్తికరంగా మారింది.ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు ఉండగా 164 సీట్లలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఒక్క రాజ్యసభ అభ్యర్థి విజయం సాధించాలంటే కనీసం 25 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. ప్రస్తుతం వైఎస్ఆర్సీపీకి ఉన్న ఎమ్మెల్యేలు 11 మంది మాత్రమే. దీంతో ఆ పార్టీ రాజ్యసభ బరిలో నిలిచేందుకు కూడా అవకాశం లేదు.. దీంతో మున్ముందు ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానాలన్నీ టీడీపీ కూటమికే దక్కనున్నాయి.

# అర్ధరాత్రి వేళ 'ఆపరేషన్ చబుత్ర'

### ఆకతాయిల ఆటకట్టించిన నల్గొండ పోలీసులు

**నల్గొండ, నవంబర్ 27:** ఆపరేషన్ చబుత్ర తో నల్గొండ జిల్లా పోలీసులు ఆకతాయిల ఆటకట్టించారు.అర్ధరాత్రి వేళ పకడ్బందీగా ఆపరేషన్ చబుత్రను చేపట్టారు. ఆవారా గా తిరుగుతున్న 84 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. 48 బైకులు, 5 కార్లు, 3 ఆటోలు, 80 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. 24 డ్రంకెన్ డ్రైవ్ కేస్ లు నమోదయ్యాయి.అర్ధరాత్రి పూట ఆవారాగా తిరుగుతున్న ఆకతాయిల ఆటకట్టించేందుకు నల్గొండ పోలీసులు కొత్త ఆపరేషన్ మొదలు పెట్టారు. ఆపరేషన్ చబుత్ర పేరున చేపట్టిన ఆపరేషన్ లో అర్ధరాత్రిళ్లు ఆరుబయట అరుగుల మీద కూర్చొని బాతాకానీలు కొడుతున్న ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి నల్గొండ జిల్లా కేంద్రంలో నల్గొండ డీఎస్పీ కె శివరాం రెడ్డి, వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నలుగురు సిఐలు, 12 మంది ఎస్సైలు, 80 మంది కానిస్టేబుల్ మొత్తం 10 చెకింగ్ బృందాలుగా, 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధం చేశారు. రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 84 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. వీరందరి నుంచి 48 బైకులు, 5 కార్లు, 3 ఆటోలు, 80 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 24 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాసులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై పోలీసులు ఫోకస్ పెడుతున్నారు. తప్ప తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతూ.. గొడవలు సృష్టిస్తున్న, అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించమని పోలీసు అధికారులు హెచ్చరించారు. అలాగే ఇప్పుడు జరుగుతున్న నేరాల్లో ముఖ్యంగా మైనర్లు, 30 సంవత్సరాల లోపు ఉన్నవాళ్లే అధికంగా ఉంటున్నారని, వీళ్లకు కౌన్సిలింగ్ ఇస్తామని ప్రకటించారు." నల్గొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101